విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 17, జూన్ 2023

అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణాపై ఉక్కు పాదం మోపండి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణా, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల నియం త్రణకై బ్లాక్ స్పాట్లను గుర్తించి ఆ మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణా, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురు గు మందుల విక్రయాల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, డిఆర్ఓ పుల్లయ్య తదితర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై పీడీ యాక్ట్ అమలు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇరిగేషన్, మైనింగ్, సివిల్ సప్లై, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటై గుర్తించిన బ్లాక్ స్పాట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీచేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ రవాణా, రైతాంగం నష్టపోకుండా తీసుకోవాల్సిన అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చుకుని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తూ సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఎస్పిని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు ముందుకొచ్చి పోలీసులకు సమాచారమిచ్చి సహకరించాలని కోరారు. అనంతరం సంబంధిత అధికారులు అక్రమ అసాంఘిక కార్యకలాపాలపై తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో మైనింగ్, ఇరిగేషన్, సివిల్ సప్లై, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మహానంది : జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే.రామ కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగ నాయుడు,జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్,ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరు తున్నటువంటి సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆర్ సామేలు, మండల కార్యదర్శి వీరప్ప, సహాయ కార్యదర్శి మహేశ్వరమ్మ, సీపీఐ నాయకులు తెలిపారు.

సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీఓ మహబూబ్ దౌలా సూచించారు.శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని 1,5 వ సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో అందించే వివిధ సర్వీసులను గురించి అడిగి తెలుసుకున్నారు .అలాగే సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.ప్రతి రోజు స్పందన కార్యక్రమానికి వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమం లో ఇన్‌చార్జ్ ఈఓఆర్డి సుదర్శన్ రావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పగిడ్యాల : మండల పరిధిలోని నెహ్రూ నగర్

గ్రామంలో ఉపాధి హామీ పథకం ఏపీడీ అన్వరా బేగం ఆధ్వర్యంలో శుక్రవారం పండ్ల తోటల పెంపకంపై వాలంటీర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంపై చాలామంది రైతులకు పూర్తిస్థాయి అవగాహన లేకపోవడంతో ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు పొందలేకపోతున్నారని ఆమె తెలిపారు. మొక్కలు నాటేందుకు గుంతలు తీయడం మొదలుకొని మొక్కలు పెరిగే వరకు అన్ని ఖర్చులు ప్రభుత్వమే అందిస్తుందని ఆమె. తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి మద్దిలేటి ,రైతులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ సమీపంలో వెలిసిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలోని నీటి పెద్ద గుండంలో గురువారం సాయంత్రం వల్లే భాస్కర్ అనే వ్యక్తి ఈత కొట్టడానికి వెళ్లి ఈదుతూ గల్లంతయ్యాడు. గల్లంతైన భాస్కర్ కోసం బంధువులు, ఈత బాగా తెలిసిన వారు ఎంత గాలించినా ఆచూకీ లభించలేదు. ఆలయం అధికారులు, మండల ఎస్సై శివ శంకర్ నాయక్, డోన్ విపత్తుల నివారణ కేంద్రం ఎస్సై రంగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు, గజ ఈతగాళ్ళను రప్పించి గాలింపు చర్యలు చేపట్టగా ఎట్టకేలకు శుక్రవారం నాడు గల్లంతైన వల్లే భాస్కర్ మృతదేహం లభ్యమయింది. బేతంచెర్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవననిర్మాణ భూమి

విశాలాంధ్ర - బనగానపల్లి : ఏ ప్రాంతంలో అయినా జనాభా అభివృద్ధి చెందితే వ్యాపారం అభివృద్ధితో పాటు పట్టణం అభివృద్ధి చెందుతుందని బనగానపల్లెఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ శివార్ల లోని గుత్తి రహదారిలోని స్థానిక క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యాలయ భవనం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైకాపా ఇంచార్జి కాటసాని తిరుపాలు రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల విన్నపం మేరకు అసోసి యేషన్ కార్యాలయ భవనం నిర్మాణం కొరకు రూ. 50లక్షల విలువగల ఐదున్నర సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగిం దన్నారు.బనగానపల్లె ఎంపీడీవో శివరామయ్య, నూకల విజెయుడు, నల్లగట్ల వెంకటేశ్వర్లు, యాగంటి చైర్మన్ బుచ్చిరెడ్డి,క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గుండా రవికుమార్, గుండా శ్రీని వాసులు, హనుమాన్, ప్రతాప్,రమేష్, ఆర్యవైశ్య సంఘం ప్రము ఖులు గాధం శెట్టి వేణుగోపాల్, కార్యదర్శి చక్రపాణి, డాక్టర్ రవి కుమార్, ,వంకదారి గోపాల్ డాక్టర్ మహ్మద్ హుస్సేన్, సీనియర్ న్యాయవాది టి.మాధవరెడ్డి వైకాపా నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, అబ్దుల్ ఫైజ్ తదితరులు పాల్గొన్నారు.

Change of Name

I SHAIK FAIZOON BI (old name) W/o SHAIK SHAIKSHA VALI, H. No. 22-47, Panpatti, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name SHAIK FAIZOON BI (old name) TO SHAIK FAIJUN BI (new name) and known as SHAIK FAIJUN BI

Change of Name

I KALVA MAHAMMAD KARIM (old name) S/o KALVA MAHABOOB KARIM, H. No. 6-66A, Rangaraju street, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name KALVA MAHAMMAD KARIM (old name) TO KALVA MOHAMMED KARIM (new name) and known as KALVA MOHAMMED KARIM

అధికార పార్టీ నాయకులు అక్రమ ఎర్రమట్టి, ఇసుక రవాణాను అరికట్టండి

విశాలాంధ్ర - నంద్యాల : మహానంది మండలంలో అధికార పార్టీ నాయకుల అక్రమ ఎర్రమట్టి, ఇసుకను దౌర్జన్యంగా రవాణా చేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు వాటిని పరిశీలించి అక్రమ రవాణా అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగ నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా మహానంది మండల అధికార పార్టీ నాయకులు ఎర్రమట్టి ఆగడాలకు అడ్డు, అదుపు లేకుండా గాజులపల్లె, గోపవరం గ్రామాలలో చెరువుల లోని ఇసుకను, మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ లక్షలు గడుస్తున్నారని, రెవెన్యూ అధికారులు కళ్ళున్న గుడ్డివాళ్ళలా చూస్తూ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గోపవరం గ్రామం చెరువులో విచ్చలవిడిగా ప్రొక్లైన్లను ఉపయోగించి 150కి పైగా ట్రాక్టర్లు 10కి పైగా టిప్పర్లు బహిరంగంగానే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, గత రెండు రోజుల నుంచి పగలు, రాత్రి తరలిస్తున్నా అధికారులు ముడుపులు తీసుకొని చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని, వెంటనే అక్రమ రవాణా అరికట్టకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అక్రమ రవాణాను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

పరివార దేవాలయాల్లో పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరజిల్లు తున్న శ్రీశైల మహా క్షేత్రంలో శుక్రవారం నాడు కుమారస్వామి కి అంకాలమ్మ అమ్మవారికి, బయలు వీరభద్ర స్వామికి భ్రమ రాంబా దేవి అమ్మవారికి ఊయల సేవ లోక కళ్యాణార్థం దేవస్థానం వారు సర్కారీ సేవగా నిర్వహించారు. పరివార దేవాలయాల్లో దేవతామూర్తులకు ఇష్టమైన తిథి వార నక్షత్రపు రోజుల్లో అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల లోకం సుభిక్షంగా ఉండటంతో పాటు సకాలంలో తగినంత వర్షాలు పడి పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని లోక క్షేమాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారు ప్రత్యేక పూజలను సర్కారీ సేవగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం నాడు కుమారస్వామికి బయలు వీరభద్ర స్వామికి అంకాలమ్మ అమ్మవారికి, దేవస్థానం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విచారణలో జాప్యం చేస్తున్న అధికారులు

విశాలాంధ్ర - నంద్యాల : డిటిడబ్లుఓ ఉసెనయ్యపై విచారణ లో అధికారులు జాప్యం చేస్తున్నా రని ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించకపోతే రాష్ట్ర స్థాయి అధికారులకు పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నంద్యాల సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐ ఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనంజయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా పని చేస్తున్న హుస్సేనయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ట్రైబల్ స్కూల్స్ హాస్టల్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. బిల్లులు చేయాలంటే ప్రతి వార్డెన్ అతనికి 5000 ముడుపులు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేసు న్నాడని ఆరోపించారు.కలెక్టర్ స్పందించి అతని అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అతన్ని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో కలెక్టర్ కార్యాలయాన్నిముట్టడిస్తామనిహెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్, నాయకులు లోకేష్, చంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమవుతున్న చెంచు గిరిజనుల భూములు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా,శ్రీశైలం నియోజకవర్గం లోని పలు చెంచు గిరిజన గూడెంలలో చెంచు గిరిజనులకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని గిరిజన సంక్షేమ సంఘం నాయ కులు జవహర్ నాయక్ తెలిపారు. శుక్రవారం నాడు చెంచు గిరిజనులతో మాట్లాడుతూ రుద్రకోడూరు చెంచుగూడెం, చదర ంపెంట చెంచుగూడెం, కొట్టాల చెరువు, ఎర్రగుంట్ల చెంచుగూడెం,నాగలూటి చెంచు గూడెంకు చెందిన చెంచు గిరిజనుల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని,చెంచు గిరిజనులకు ఐదువేలు,పది వేల రూపాయలు ఆశచూపి కొన్ని సంవత్సరాల నుంచి వారి భూమిని గిరిజనేతరులు సాగుచేస్తూ అనుభవిస్తున్నారని, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చినటువంటి భూమిని సాగు చేసుకోలేక వారికి ఆర్థిక స్తోమత లేక,వారికి వ్యవసాయ పనిముట్లు,పొలం దున్నుకోవడానికి ఎద్దులు, ట్రాక్టర్లు లేక,తక్కువ డబ్బు లకే గుత్తాకు ఇవ్వడం జరిగిందని,చాలా మంది చెంచు గిరిజన రైతులకు రైతుభరోసా డబ్బులు రావటం లేదని, చెంచు గిరిజనుల సమస్యలు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, క్రింద గిరిజనులకు ఇచ్చిన భూములు వారికే చెందాలని,చెంచు గిరిజనుల భూములు కొనడం నేరమని, చెంచు గిరిజనుల పొలాల్లో బోర్లు వేసి,వ్యవసాయ పనిముట్లు వారికి అందించి, పొలం దున్నుకోవ దానికి ఎద్దులు, ట్రాక్టర్లు ఇవ్వాలని, చదరంపెంటఎర్రగుంట్ల, ముసలి మడుగు చెంచుగూడెంలకు చెందిన చెంచు గిరిజనుల భూములు అటవీశాఖ అధికారులు ఆక్రమించుకోవాలని చూడడం చాలా దుర్మార్గమని ,రెండు సంవత్సరాల పాటు కరోనాతో చెంచు గిరిజనుల ఆరోగ్యం సరిగా లేక పంటలు వేయలేదని, అదే అదునుగా చూసుకుని చెంచు గిరిజనులను పొలాలకు పో కుండా అటవీశాఖ అధికారులు అడ్డగించడం చాలా అన్యాయమని, అటవీ హక్కుల చట్టం ప్రకారం సర్వ హక్కులు చెంచు గిరిజనులకే ఉన్నాయని, అన్నివిధాలుగా గిరిజనులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

గృహ నిర్మాణాలు ప్రారంభించాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : జగనన్న కాలనీలలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించాలని ఎంపీడీవో ఉమామహేశ్వం రావు లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆర్.పాం పల్లి గ్రామంలో జగనన్న కాలనీని అధికారుల బృందం సందర్శించింది. 43 మంది లబ్ధిదారులకు గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందన్నారు. నిర్మాణాలు ప్రారంభిస్తే వివిధ దశల్లో బిల్లులు ప్రభుత్వం మీ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తుందని హౌసింగ్ ఏఈ నరసింహారావు లబ్ధిదారులకు సూచించారు. మౌలిక వసతుల్లో భాగంగా నీరు, రహదారుల సౌకర్యానికి తన వంతు కృషి చేస్తానని గ్రామ ఉప సర్పంచ్ కందుల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్‌షాదిక్‌భాష,ఇంజనీరింగ్ అసిస్టెంట్ భూపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఆటో బోల్తా ఒకరు మృతి

విశాలాంధ్ర - అవుకు : అవుకు - బనగానపల్లి రహదారిలో జమ్ములమ్మగుడి సమీపాన పెద్ద మోరీ వద్ద ఆటో బోల్తా పడిన సంఘటనలో ఎస్సార్ బీసీ ఉద్యోగి బాలాజీ సింగ్ (58)వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బనగానపల్లె నుండి అవుకు వస్తున్న ఆటో అవుకు సమీపాన ఉన్న జమ్ములమ్మ గుడి సమీపంలో పెద్దమోరి వద్ద ఆటో అకస్మాత్తుగా బోల్తాపడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో బనగానపల్లె పట్టణంలోని ఎస్సార్ బీసీ డివిజన్ వన్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ సింగ్ 58 అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని తెలిపారు. మరొక్క ప్రయాణికుడు కూడా గాయపడడంతో అతనిని చికిత్స నిమిత్తం బనగానపల్లె పట్టణాన్ని చెందిన 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అవుకు ఎస్సార్ బీసీ లో విధులు నిర్వహిస్తున్న బాలాజీ సింగ్ ఈమధ్యనే బనగానపల్లె ఎస్సార్ బీసీకి బదిలీ కావడం జరిగిందని తోటి ఉద్యోగులు తెలిపారు. ఈ ప్రక్రియలోనే బనగానపల్లెలో విధులు నిర్వహించి బదిలీ కి చెందిన కాగితాలను కొన్ని అవుకు ఎస్సార్ బీసీ కార్యాలయంలో అందజేసేందుకు వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుందని తోటి సిబ్బంది తెలిపారు. మృతుడి భార్య పిల్లలు హైదరాబాదు పట్టణంలో నివాసం ఉంటున్నారని వారికి ఈ సమాచారం అందించినట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. ఆటో అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని తోటి ప్రయాణికులు వాపోయారు. ఈ ఘటనపై అవుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

69లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : మండలం కొత్తపల్లి గ్రామంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్రెడ్డి 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, 19లక్షలతో ప్రభుత్వ పాఠశాల మేజర్, మైనర్ మరమ్మతులను చేపట్టి ఆధునీక రించిన పాఠశాల పనులను ప్రారంభించారు.గడప గడపకు మన ప్రభుత్వం క్రింద విడుదల చేసిన 38లక్షల నిధులతో గ్రామంలో పలు పనులకు శంకుస్థాపన చేయడం జరి గింది. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రశాంత వాతావరణాన్ని కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గత 3 సంవత్సరాలుగా పలు కారణాల వల్ల అభివృద్ధిలో కొంత వెనుకబడ్డామని, వాటిని అధిగమించి గ్రామంలో నేడు31లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించా మన్నారు. కొత్తపల్లి అంటేనే ఫ్యాక్షన్ అనే వాతావరణం నుండి దూరం చేస్తూ గ్రామాన్ని మున్ముందు మరింత అభివృద్ధి చేసి చూపెడ తామన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంపీడీవో సుగుణ, వైఎస్సార్సీపీ నాయకులు నరేంద్రారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కరెడ్డి, గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

27 రోజుల మల్లన్న హుండీ ఆదాయం

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ సేవ క్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో భక్తులు స్వామి అమ్మవార్లకు గత 27 రోజుల నుండి భక్తులచే సమర్పించబడిన కానుకలను శుక్రవారం రోజు లెక్కించడం జరిగింది. ఈ లెక్కింపులో 4,03,29,226 రూపాయల నగదు 521 గ్రాములు700 మిల్లి గ్రాముల బంగారు 6 కేజీల130 గ్రాముల వెండి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లకు రాబడిగా లభించాయి. వీటితోపాటు పలు విదేశీ డాలర్ కూడా స్వామి వారికి రాబడిగా లభించాయి. ఈ లెక్కింపు అంతా కూడా సీసీ కెమెరాలు, పోలీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణ అధికారి ఎస్ లవన్న తెలిపాడు.

నిరసన వ్యక్తం చేసిన మైనార్టీ ప్రజలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి మసీదు రేకుల షెడ్డు పై అతి తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను మరమ్మత్తులు చేయాలని ముస్లిం మైనార్టీలు ప్రజలు శుక్రవారం సాయంత్రం శాంతియుత నిరసనకు దిగారు. గత కొన్ని రోజుల నుండి విద్యుత్ తీగలు మసీదు రేకుల షెడ్డు కు అతి సమీపంలో వేలాడుతూ ఉండగా వాటిని సరిచేయమని స్థానిక విద్యుత్ అధికారులకు సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదని వారు వాపోయారు.గాలి వానలు వీచే సీజన్ ప్రారంభమై ఎప్పుడుప్రమాదం జరుగుతుందో తెలియని భయాందోళన నెలకొని ఉన్నదని సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ ప్రమాదం జరగకుండా విద్యుత్ తీగలను మరమ్మతులు చేయాలని వారు కోరారు.

అవినీతి డైనోసర్...మారుతీ శంకర్

విశాలాంధ్ర - మిడుతూరు : అవినీతికి లంచగొండితనానికి పాల్పడుతున్న ఎస్సై పై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలో తులసివనంలో గంజాయి మొక్కల మిడుతూరు ఎస్సై మారుతి శంకర్ తయారయ్యారని రాష్ట్ర వైసీపీ పార్టీ అదనపు కార్యదర్శి చెరుకు చెర్ల రఘురామయ్య ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని చెరుకు చెర్ల గ్రామంలోని ఆయన స్వగృహం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ పంచాయతీలు చేస్తూ అంతేకాక న్యాయం కోసం స్టేషన్ కి వెళ్తే ఇరు వర్గాలపై కేవలం డబ్బుల కోసమే కేసు నమోదు చేస్తారని .కేసు నమోదు అయ్యాక 20 రోజులు వరకు కోర్టులో హాజరు పరచకుండా ఆ తర్వాత హాజరు పరిస్తే గడువు దాటిన నేపథ్యంలో కోర్టు రిమాండ్ ను రిజెక్ట్ చేస్తుందని తెలిసి ఈ టెక్నిక్ తోనే కేసు నమోదు చేయడం డబ్బులు వసూలు చేస్తూ రోజుకు ఎస్సై లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నాడని ఆయన తెలిపారు. ఎస్సై గ్రామ గ్రామాన బ్రోకర్లను ఏర్పాటు చేసుకుని పంచాయతీలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారన్నారు. సమస్యలు ఏమైనా చెబుదామని వెళ్లే లోపే బూతుల పురాణం తిడతాడని నోటి నుంచి వచ్చే బూతులకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. రెండు రోజుల క్రితం చెరుకు చెర్ల గ్రామంలో ఎస్సై కొట్టాడంటూ పురుగుల మందు తాగిన కేసులో పదిమంది పోలీసులు వెళ్లి ఎస్సై ప్రమేయం లేదంటూ చెప్పాలని కుటుంబ సభ్యులను బెదిరించినట్లు ఆయన తెలిపారు. పోలీసు తో పెట్టుకోవద్దు ..ప్రెస్ మీట్ పెట్టొద్దంటూ.. అంటూ ఓ పోలీస్ ఉన్నతాధికారి తనను బెదిరింపులకు గురి చేయడమే కాకుండా.. అయ్యా .. నీ పైన ఉన్న క్రిమినల్ కేసు ఫైలు చేత పట్టుకొని తిరుగుతున్నాడని అవసరమైతే నీ చిట్టాఇవ్వుతాడంట ఒకసారి ఆలోచించు అంటూ బెదిరింపు కాలు వచ్చిందన్నారు. ఎస్సై నన్ను ఎన్కౌంటర్ చేసిన బాధ లేదు. అయినా ఆయన అవినీతిపై మా కుటుంబ సభ్యులు చిట్టా విప్పుతారని తెలిపారు. వీపనగండ్ల గ్రామంలో ఓ సామాజిక వర్గానికి రస్తా విషయంలో గొడవలు తదితర సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వస్తే వారి సమస్యలు సమరస్యంగా పరిష్కరించకుండా ఇరువర్గాల మధ్య మధ్యవర్తుల ఏర్పాటు చేసుకుని అక్రమ సంపాదన ధ్యేయంగా ఎస్సై పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈఓఆర్డిగా బాలు నాయక్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు మండలంలోని వడ్ల రామాపురం, సుండిపెంట పంచాయతీ సెక్రటరీగా పనిచేయుచున్న కె.బాలు నాయక్‌ను ఆత్మకూరు ఇంచార్జి ఈఓ ఆర్ డి గా నియమించడంతో నియామక పత్రాలను ఎంపీడీఓ జి.మోహన్ కుమార్, ఎఓ జి.వి.మోహన్ కుమార్ ల చేతుల మీదుగా శుక్రవారం అందజెశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది బాలునాయక్‌కు అభినందనలు తెలియజేశారు.

బదిలీ బాధాకరం

విశాలాంధ్ర - డోన్ : అంకితభావంతో పని చేస్తున్న ఉపాధ్యాయ దంపతులు బదిలీ బాధాకరమని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వరదరాజులు అన్నారు. తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల పని చేస్తున్న మల్లీశ్వరి, శ్రీనివాసరెడ్డి దంపతులు ఆదోని మండలం పెద్ద తుంబలం, డోన్ మండలం కమలాపురం బదిలీ కావడంతో శుక్రవారం ఉపాధ్యాయ దంపతులను సన్మానించారు.వరదరాజులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించే వారన్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి తల్లి దండ్రులుకు అవగాహన కల్పించే వారన్నారు. వెనుకబడిన విద్యా ర్థులకు చదువు చెప్పేవారన్నారు. ఉపాధ్యాయులు బదిలీ కావడం బాధకారమే అయినప్పటికీప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవన్నారు.

ఇంటి స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించాలి

విశాలాంధ్ర - నంద్యాల : మున్సిపల్ పర్మనెంట్ కార్మికులకు ఇంటి స్థలాలిచ్చి పక్కాఇళ్లను నిర్మించి మున్సిపల్ కాలనీ ఏర్పాటు చేయాలని మున్సిపల్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసాలకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ప్రసాద్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసు లు, రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ సోమన్న, మున్సిపల్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కోటయ్య, వరదరాజు, బాలాజీ తెలిపారు. మాట్లాడుతూ గతంలో శిల్పామోహన్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు మున్సిపల్ పర్మినెంట్ కార్మికు లకు 96 మందికి క్వార్టర్స్ ఇచ్చారని, మిగతా 58 మందికి ఇవ్వలేదని, కావున ఇప్పటికైనా వారికి ఇంటి స్థలాలివ్వాలన్నారు.వారు అద్దె ఇళ్లలో ఉంటూ బాడిగలు కట్టుకోలేక వారి పిల్లలకు చదువులు చెప్పించుకోలేక ఇంటి ఖర్చులతో కుటుంబాన్ని నెట్టుకురాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇంటి స్థలాలిచ్చి మున్సిపల్ క్వార్ట ర్స్‌ను నిర్మించాలన్నారు. మున్సిపల్ పర్మినెంట్ కార్మికులు హైమా వతి కృపమ్మ, దావీదు, మదార్ వలి, వెంకటమ్మ జోజమ్మ సరోజమ్మ నాగ సుబ్బరాయుడు సుజానమ్మ సాకే లక్ష్మీదేవి రమణమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 17, జూన్ 2023

ప్రొ హరగోపాల్‌పై అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు క్రైం : పౌరహక్కుల నేత ప్రొపెసర్ హరగోపాల్‌పై అక్రమంగా పెట్టిన ఉపా చట్టం కింద పెట్టిన కేసును బేషరత్‌గా ఉపసంహరిం చుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా స్వామ్యహక్కులను కాలరాస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి గొంతు నొక్కేసేందుకు అనేక మంది మేధావులపై పత్రికా రచయితలపై పౌరహక్కుల నేతలతపై కాలం చెల్లిన బ్రిటీష్ కాలంనాటి దేశద్రోహం చట్టం కింద కేసులు బనాయిస్తూ విచారణ లేకుండా జైలులో పెడుతున్నారన్నారు. పౌరహక్కుల నేత హరగోపాల్‌పైప్రగతిశీల మహిళా సంఘం నాయకులు సంధ్యా తది తరులపై ఈ చట్టంను ప్రయోగించి నియంతృత్వ పద్ధతులను అమలు చేస్తున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వత్తాసు పలుకుంతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక భావప్రకటనా స్వేచ్ఛను హరించే పద్ధతుల్లో బనాయించిన ఉపాచట్టం క్రింద బనాయించినకేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని రామాంజనేయులు కేంద్రప్రభుత్వంను డిమాండ్ చేశారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్దుబాటు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జీ రంగన్న డిమండ్ చేశారు. శుక్రవారం పట్టణ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, జిల్లా నాయకులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి బిటి.చిన్నన్న, పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచను అని చెప్పి మాట తప్పేరని విమర్శించారు., 'జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారం మోపడం జరిగిందని వారు తెలిపారు. కరెంటు చార్జీలు చూస్తే అసలు కంటే కొసరే ఎక్కువ ఉందన్నారు. ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో ప్రతి సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్యని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం విద్యుత్ అధికారి ఏడీకి వినతి పత్రం అందచేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం సత్తన్న, పార్టీ ప్రజాసంఘాల నాయకులు కాజా, దాదావలి, మాలిక్, మల్లికార్జున గౌడ్, హనుమంతు, నరసింహులు,వీరేష్, యోహాన,వీరేంద్ర, నాగేంద్ర, వీరాంజి గౌడు, ఆంజనేయ,శాంతప్ప,విజయ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమన్న, విజయేంద్ర, సాబీర్,శరత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : దళితులకు ఇళ్లస్థలాలు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తరి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఈశ్వర్ రెడ్డి భవనం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి కావస్తున్న, నేటికీ దళితుల కు ఇళ్ల స్థలాలు లేక ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆదోని రోడ్డు సమీపంలో సర్వేనెంబర్ 95లో దళితులకు ఇల్లా స్థలాలు కేటాయించి, తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డిఓ మోహన్ దాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సురేంద్ర, సుంకన్న, రాముడు, నెట్టికంటయ్య, ఆనంద్, పులికొండ, సురేష్, రంగమ్మ, అంజనమ్మ, పెద్దక్క, లక్ష్మి, రాఘవేంద్రమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగం పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి : ప్రతి రైతుకు విద్యుత్ వినియోగంపై అవగాహన ఉండాలని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి విద్యుత్ సబ్ స్టేషన్ లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా కనెక్షన్లు తీసుకునే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనెక్షన్ మంజూరు చేస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో కనెక్షన్ కావాలంటే రెండు లేక మూడు సంవత్సరాలు పట్టేదన్నారు. రైతుల పట్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలిపారు. విద్యుత్ ఈ ఈ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి సాయంకాలం 5 గంటల వరకు కరెంటు ఇస్తామన్నారు. వ్యవసాయ రైతులు మోటర్ కనెక్షన్ దగ్గర జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్తును పొదుపుగా వాడాలని ఆయన అన్నారు. విద్యుత్ పై ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత లైన్ మాన్ కు లేదా విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు తెలియజేయాలన్నారు. క్రిష్ణగిరి విద్యుత్ ఏఈ మద్దిలేటి, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, లైనింగ్ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, లైన్మెన్లు రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో ఆటపాటలతో విద్య

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అంగన్వాడీలలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి అన్నారు చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో అంగన్ వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలం దరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు తమ పరిధిలోని ప్రీ స్కూల్ పిల్లలందరినీ గుర్తించి అంగన్ వాడీ కేంద్రాలకు రప్పించుకోవాలని ఆదేశించారు. అంగన్ వాడీ కేంద్రాలలోనే పాఠశాలలకు వెళ్లేందుకు పిల్లలను సన్నద్ధం చేయాలని తెలిపారు.అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

హొళగుందకు బస్సులు నడపాలి

విశాలాంధ్ర - హొళగుంద : ఆదోని వయా హెబ్బటం హొాల గుందకు రద్ధయిన బస్సులను వెంటనే నడపాలని వైకాపా యువ నాయకుడు ఎస్కే గిరి డిమాండ్ చేశారు. కర్నూల్ రీజినల్ మేనేజర్ వెంకట్రామంకు శుక్రవారం వినతి పత్రాన్ని ఇచ్చారు వైకాపా యువ నాయకుడు ఎస్కేగిరి మాట్లాడుతూ ఆదోని ఆలూరు మీదుగా హొాళ గుందకు బస్సులు నడపడం వల్ల ప్రజలు విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. రద్దయిన బస్సులను నడిపితే ప్రజలకు రైతులకు విద్యార్థులకు ఎంతో అనుకూలమవుతుందన్నారు. వర్షాలు ప్రారం భమయ్యాయని రైతులు విత్తనాల కోసం ఆదోని ,కర్నూల్ ,ఎమ్మిగనూర్ తదితర ప్రాంతాలకు తరలి వెళుతున్నారని బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు ప్రారంబ ˆమైనందున విద్యార్థులు రావాలంటే నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. రీజనల్ మేనేజర్ చర్యలు తీసుకొని వెంటనే బస్సులు నడపడానికి చర్యలు తీసుకోవా లని వైకాపా యువ నాయకుడు ఎస్కే గిరి విజ్ఞప్తి చేశారు.

సర్కార్ వైన్ షాప్ తనిఖీ

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల పరిధిలో గోవింద పల్లె గ్రామం లోని మద్యం దుకాణాన్ని నంతద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు.స్టాకు రికార్డులను క్రయ విక్రయాలను విధి విధానల గురించి సిబ్బందికి నిర్ణిత ధరలకు మద్యం అమ్మకాల గురించి లెక్కల బ్రాండ్ గురించి అవగాహన కల్పించారు. అన్ని మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్స్ స్వైపింగ్ పేమెంట్ ఏర్పాటు చేయడమైనదని మద్యం ప్రియులు డిజిటల్ పేమెంట్ ను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అస్లాం బెగ్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని పేదలందరికి ఇంటిస్థలాలు ఇవ్వాలని, ఇంటినిర్మాణంకు 5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. జగన్నాథం డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ నగర పార్టీ జనరల్ బాడీ సమావేశం పార్టీ కార్యాలయంలో నగర పార్టీ సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షతన సమావేశం జరి గింది. ఈ సమావేశంకు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఎస్ఎన్ రసూల్, వి. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు నగరంలోని వేలాది మంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని వారందరికీ ప్రభుత్వం తక్షణమే స్పందించి కర్నూలు నగరానికి కూత వేటు దూరంలో ఉన్న జగన్నాథ్ గట్టులో దాదాపుగా 18వేల 800 ఇండ్లు అసంపూర్తిగా పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. టీడ్కో గృహాలు తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని లేని పక్షంలో చలో జగన్నాథ్ గట్టు పిలుపు ఇచ్చి పేదలందరకు ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇందిరమ్మ గృహాల సముదాయంలో మౌలిక సదుపాయాల కోసం 150కోట్ల రూపాయలు కేటాయించాలని, అసం పూర్తిగా ఉన్నటువంటి ఇండ్లకు వ్యక్తిగత లోను కింద ఇంటి నిర్మాణం కోసం లక్ష రూపాయలు ప్రభుత్వం సహాయం చేయాలని టిట్కో గృహాలు పూర్తయినేటివి తక్షణమే లబ్ధిదారులకు ఇచ్చేసి పూర్తికానటువంటి ఇండ్లన్ని టిని తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని, గృహ సముదాయంలో మౌలిక సదుపాయాలు మురికి కాలువలు వీధిలైట్లు మంచినీళ్లు బస్సు సౌకర్యం కల్పించి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు,నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్,సీపీఐ నగర్ కార్యవర్గ సభ్యులు నల్లన్న నాగరాజు, ఈశ్వర్ ఎం బిసన్న వెంకటేష్ అన్వర్ గిద్దమ్మ ,మహిళా సమైక్య నాయకులు శ్రావణి, అమినబి, పావని ,సుధాదేవి, శశికళ, చంద్ర ,కోటమ్మ నగరంలోని వివి ధ శాఖల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : దేశంలో,రాష్ట్రంలో విద్యారంగాన్ని అయోమయంగా తయారు చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న అధ్యక్షత జరిగింది. వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలల విలీనాన్ని చేయడం వలన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే అవస రం ఉండదని, యూజీసీ నిధులు విడుదల చేయకుండా ఉండటం, యూనివర్సిటీ విద్యావ్యవస్థను ధ్వంసం చేయడం, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న వసతి దీవెన, జగనన్న విద్య దీవెన, అమ్మఒడి, నాడు-నేడు,కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీ, విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు చదువుకునేందుకు గాను విధ్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాలను తీసుకువచ్చి వాటికి రకరకాల నిబంధ నలు పెట్టి,రాష్ట్రంలో ఉన్న అందరు విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు అందకుండా వాటిలో కూడా కోత కోసి రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థులంద ˆరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని గొప్పలు చెప్పుకునే పరిస్థితి దాపురించింది. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తా మని చెప్పి వాటి కాంట్రాక్టు పనులను వైఎస్ఆర్ సిపి నాయకులకు కాంట్రాక్టు పనులు అప్పచెప్పడంతో ఎక్కడా కూడా పనులు నాణ్యతగా లేవని వాటిలో కమీషన్ పేరుతో దోచుకుతింటున్నారు తప్ప ఎక్కడా పూర్తి స్థాయిలో పనులు జరగడం లేదు. బకాయిలు చెల్లించకపోవడం వల్ల అనేక మంది స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాష్ట్రం మొత్తం ఇంకా పూర్తి స్థాయిలో అంద చేయలేదన్నారు.వీటన్నిం టి సమస్యలపై ఎప్పటికప్పుడు విద్యార్థులను సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, జిల్లా ఆఫీస్ బేరర్స్ విజేంద్ర, షాభీర్ బాషా, థామస్,శరత్‌కుమార్,జిల్లాకార్యవర్గ సభ్యులు శ్రీరంగ, ఈరేష్,ఈశ్వర్, దస్తగిరి,నజీర్, మునిస్వామి,శ్రీకాంత్, మల్లిఖార్జున,సమీర్, దస్తగిరి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు..

గృహ నిర్మాణాల్లో పురోగతి ఉండాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : జగనన్న కాలనీలో మంజూరైనటువంటి గృహాల లబ్ధిదారులు త్వరితగతిన గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేసి గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఇంజనీర్ తదితర అధికారులతో గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించి మండల అభివృద్ధి అధికారి ఏసి రాముడు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇల్లు మంజూరై రెండు సంవత్సరాలు అయినా కూడా ఇంకా ఇల్లు మొదలు పెట్టలేకపోతే వారికి ఇల్లు అవసరం లేదని భావించి రద్దు చేయబడుతుందని ఆ విషయాన్ని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ వారి వారి సచివాలయాల పరిధిలో ఉన్నటువంటి గృహాలు మంజూరు అయినటువంటి లబ్ధిదారులకు చెప్పాలని ఆయన వారికి సూచించారు. గృహ నిర్మాణాలను లబ్ధిదారులే సొంతంగా నిర్మాణం చేసుకుంటాము అనేటువంటి గృహాల లబ్ధిదారులకు వైకెపి నుంచి అలాగే డి ఆర్ డి ఏ నుంచి సంబంధిత మొత్తం కూడా లోన్ గా ఇవ్వటానికి ఏపీఎంను ఆదేశించారు. అదేవిధంగా గృహము నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 90 రోజులు మాస్టర్ వేసేటువంటి వెసులుబాటు ఉన్నందున గృహాలు మంజూరు అయ్యి కంప్లీట్ చేసుకున్న ప్రతి ఒక్కరికి 90 రోజుల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వారికి చెల్లింపు చేయుటకు ఏర్పాటు చేయాలని ఏపీ ఎం ను అలాగే ఏపీఓను ఆదేశిస్తూ ప్రతిరోజు ఈ గృహ నిర్మాణంలో పురోగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని సచివాలయాలు ఇంజనీర్ అసిస్టెంట్లను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏసీ రాముడుతో పాటు హౌసింగ్ ఏఈ సుమంత్,ఏపీఎం వెంకటస్వామి, ఏ పీ ఓ లక్ష్మన్న అన్ని సచివాలయాలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కొత్త డిఎంతో పరిచయ కార్యక్రమం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు డిపో నేషనల్ మస్దరు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మిగనూరులోని డిపో మేనేజర్ కార్యాలయంలో కొత్తగా వచ్చిన డిపో మేనేజర్ అమర్నాథ్ మర్యాద పూర్వకంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌పిఎం సాహెబ్ అధ్యక్షతన జరిగింది. అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ యు.గోపాల్ డిపో మేనేజర్‌ని పూల మాలతో, డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ శాలువాతో సత్కరిం చడం జరగింది. డిపో మేనేజర్ మాట్లాడుతూ డిసిప్లిన్ ఇంపార్టెంట్‌గా తను భావిస్తున్నట్లు అందరూ డిస్ప్లిన్‌గా ఉంటే అందరికీ తన సహాయ సహకారాలు ఉంటాయని డిపో అభివృద్ధికి తోడ్పడు ఏ ఉద్యోగి కైనా తను గౌరవం ఇస్తానన్నారు. మనస్ఫూర్తిగా పనిచేసే డిపో అభివృద్ధికి తోడ్పడాలని తదుపరి కొంతమంది ఉద్యోగులు అడిగిన వాటి గురించి నేను సమస్యలను ఒక్కొక్కటిగా తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. యు గోపాల్, ఎస్పీఎం సాహెబ్, ఎస్ ఎం రఫీక్, కే యం సాహెబ్, భాస్కర్, ఓంకార్, ఎస్ ఉస్మాన్, బి రఫిక్, ఎంఎండి షరీఫ్, ఎంఎల్ రెడ్డి, బి వెంకన్న, ఎస్ యునూస్, నరసయ్య, మీసాల నరసింహులు, కండక్టర్ నరసింహులు, ఎం లక్ష్మిరెడ్డి, ఎస్‌విభాష, కె.సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం డిపో మేనేజర్ గారు అసిస్టెంట్ మేనే జర్ జీవి నాగరాజు ద్వారా కొత్త చార్ట్ వేయుటకు డ్యూటీకి వేసినటువంటి పేపర్లను అందజేశారు. వాటిలో త్వరితగతిన అభ్యంతరాలు తెలపాలని కోరారు. కొత్తగా వచ్చిన డిఎం తమ సమస్యలపై ఇంత తొందరగా స్పందించినందుకు నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదోని -హెబ్బటం మీదుగా హొళగుందకు బస్సు నడపాలి

విశాలాంధ్ర - హొళగుంద : ఆదోని ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాఘవేంద్ర కు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ శుక్రవారంవినతిపత్రం సమర్పించారు బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అలాగే ప్రజలు రైతులు కూడా నానా అవస్థలు పడుతున్నారంటూ అసిస్టెంట్ డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు ప్రస్తుతం కళాశాలలు హై స్కూల్ ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ప్రారంభమయ్యాయని బస్సులు లేక విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేకపోతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాఘవేంద్ర సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతం హెబ్బటం మీదుగా ఉన్న సర్వీసులను విద్యార్థులకు అనుకూలంగా యధావిధిగా కొనసాగిస్తామని చెప్పడం జరిగింది. సులువాయి ఎల్లార్తి మీదగా హొళగుందకు ప్రత్యేక విద్యార్థి బస్సులను కూడా సోమవారం నుండి యధావిధిగా కొనసాగిస్తామని అసిస్టెంట్ డిపో మేనేజర్ హామీ ఇచ్చారు.

ఈఆర్సీ భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి ఈఆర్సీ చైర్మన్ జస్టిస్ శ్రీ సి.వి. నాగార్జున రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. నగర శివారులోని ఏపీ కార్బైట్ ఫ్యాటరీ వద్ద ఉన్న ట్రాన్స్కో 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో నిర్మిస్తుండగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు. రెండు ఎకరాల్లో చేపడుతున్న ఈ పనులు ఏడాదిలోపు నాణ్యతతో పూర్తి చేయనున్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినా.. ఇప్పటి వరకు ఈఆర్సీ కార్యాలయం హైదరాబాదులోనే ఉంది. ఈ కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 25న జీఓ ఎంఎస్ నంబర్-8ని విడుదల చేశారు. దీంతో ట్రాన్స్కో సబ్ స్టేషన్లోని ఆవరణంలో పక్కా భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని ఎంపిక చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి హాజరుకాగా ఈఆర్సీ మెంబర్ సెక్రటరీ రాజబాపయ్య, టెక్నికల్ మెంబర్ రూకూర్ రాంసింగ్, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు, ట్రాన్స్ కో డైరెక్టర్ ఎకెవి భాస్కర్, ఎస్ పీడీసీఎల్ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం. ఉమాపతి, ట్రాన్స్కో ఎస్ఈ కృష్ణకుమార్, సివిల్ ఎస్ఈ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మిలటరీ కాలనీ ప్రధానోపాధ్యాయులు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు నగర శివారులోని నందనపల్లి గ్రామపంచాయతీలో ఉన్న మిలిటరీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిన్న ఉదయం 11 గంటలకు ఇటీవలే బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు ఎస్ విజయమ్మ, సీనియర్ ఉపాధ్యాయులైన సరస్వతి, హిందీ పండితులు అనిత మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ భాష లకు వీడ్కోలు సమావేశం జరిగినది. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, ప్రముఖ వ్యాపారవేత్త వేమన గౌడు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ లు పాల్గొన్నారు. ఈ వీడ్కోలు సమావేశం సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ పాఠశాల ఇంత అద్భుతంగా తయారు కావడానికి కారణమైన మాజీ ప్రధానోపాధ్యాయులు ఎస్. విజయమ్మను పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ముఖ్యంగా సీనియర్ ఉపాధ్యాయులైన జి .కృష్ణమూర్తి, తిమ్మప్ప సురేంద్ర కుమార్ లకు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు భావోద్వేగానికి లోనయ్యారు. ఏపీ పీఈటి మరియు పిడి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, జి.లక్ష్మయ్య,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కంబాలపాడు గురుకుల ప్రిన్సిపల్ సస్పెండ్

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : కంబాలపాడు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారితో పాటు కేర్ టేకర్ అంబులను సస్పెండ్ చేసినట్లు కర్నూల్ డిసిఓ వెంకటరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గుండ్లమల్లపురం గ్రామానికి చెందిన లూదియా ఎనిమిదో తరగతి చదువుతుందన్నారు. గురుకుల యజమాన్యం నిర్లక్ష్యం వల్ల గత రెండు రోజుల క్రితం విద్యార్థిని సాయంకాలం 6గంటల సమయంలో క్లాస్ రూమ్‌లో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన జరిగిందన్నారు. ఈ విషయంపై సొసైటీ రాష్ట్ర సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ విచారణ చేపట్టి ఇద్దరిని సస్పెండ్ చేస్తూ సెక్యూరిటీ రమణమ్మను సర్వీసు నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల పాఠశాల యజమాన్యం జాగ్రత్తగా ఉండాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మైనర్‌ల మోటార్ సైకిల్ డ్రైవింగ్ అరికట్టాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తి పట్టణంలో గత పది రోజుల నుండి మైనర్‌ల మోటార్ సైకిల్ డ్రైవింగ్, యువకుల ర్యాష్ డ్రైవింగ్ అరికట్టాలని స్థానిక ప్రజలతో పెద్ద ఎత్తున ఎస్సైకి ఫిర్యాదులు రావడంతో వెల్దుర్తి ఎస్ఐ పి.చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందితో శుక్రవారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.. ఇందులో భాగంగా వాహనాలు నడుపుతున్న మైనర్లకు ?26,525/ రూపా యల జరిమానా విధించారు. మోటార్ సైకిల్ డ్రైవ్ చేస్తూ పట్టుబ డిన మైనర్లను, వారి తండ్రిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఇక మీదట మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.. ఒక రోడ్డు ప్రమాదం వల్ల ప్రమాదానికి గురైన వ్యక్తే కాకుండా తన కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజలు తమ వంతు పోలీస్ శాఖకు సహకరించాలని,, కోరారు. ప్రమాదాల నివారణ కొరకు ఎస్ఐ గారు తీసుకున్న చర్యల పట్ల వెల్దుర్తి స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చినది. ఇకమీదట ఇలాంటి స్పెషల్ డ్రైవ్లు కొనసాగిస్తామని,, తల్లిదండ్రులు, దుకాణ యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇలాంటి వాటికి ఎవరైనా సహకరిస్తే వారి పైన కూడా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర - కర్నూలు క్రైం : తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 2022 ఆగస్టు 19న పి ఓ డబ్ల్యు జాతీయ కార్యదర్శి కామ్రేడ్ వి సంధ్య ప్రజాపక్ష మేధావి ప్రొఫెసర్ జి హ రగోపాల్ తదితర 152 మంది ప్రజాసంఘాల నాయకులపై తప్పుడు పద్ధతుల్లో రాజా ద్రోహం కుట్ర కేసు అయిన ఊపా కేసును నమోదు చేశారని వెంనే కేసును ఉపసంహరించుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నరసి ంహులు డిమాండ్‌చేశారు. శుక్రవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ వీరంతా మావోయిస్టు పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల్లో పనిచేస్తూ రాజ ద్రోహానికి పాల్పడుతున్నారని పేర్కొని వారి అందరిని కఠినంగా శిక్షించాలని అక్రమంగా తప్పుడు కేసులను బనాయించారవి విమర్శించారు.కామ్రేడ్ వి సంధ్య గత నాలుగు దశాబ్దాలకు పైగా మహిళల హక్కుల కోసం పోరాడుతున్న చరిత్ర అందరికి తెలిసిందే నని, ఏనాడు రహస్యంగా లేదన్నారు. హైదరాబాదు నగరాన్ని కేంద్రంగా చేసుకొని అలుపెరుగని మహిళ నాయకురాలుగా ఉంటున్న సంధ్యను మావోయిస్టులో దళాల్లో తిరుగుతున్నట్లు నూటికి నూరుపాళ్ళు అబద్ధాలతో తెలంగాణ పోలీసులు కట్టు కథల్లో ఊప లాంటి రాజా ద్రోహ కుట్రను బనాయించడాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.బొంబాయికి చెందిన న్యాయవాది సురేష్ రెండు సంవత్సరాల క్రితం మరణిస్తే ఆయన పేరును కూడా ఈ కేసుల్లో ఇరికించడం తెలంగాణ పోలీస్ ప్రత్యేకంగా ఉందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పైన ఈ కేసును మోపారన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న అనేకమంది ప్రజా నాయకులను మేధావులను అక్రమ కుట్ర కేసుల్లో ఇరికించడాన్ని ఇకనైనా మానుకోవాలన్నారు. ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ ,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కోశాధికారి ఏం గోపాల్. జి ప్రేమ రాజు పాల్గొన్నారు.

ఒలంపిక్ క్రీడా సంబరాలు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఒలంపిక్ డే సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కర్నూలు ఒలంపిక్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలను ఈనెల 16 నుండి 20 తేది వరకు సుమారు 20క్రీడాంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం నాడు సిలువ జూబ్లీ కళాశాలలో బాస్కెట్ బాల్ పోటీలను ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ క్రీడాకాలను పరిచయం చేసుకుని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దుహదపడతాయని ప్రతి క్రీడాకారుడు ఏదో క్రీడలో సాధన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఉద్ఘోదించారు. క్రీడల అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలియజేశారు. క్రీడల్లో పథకాలు సాధించే వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు ,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.